# TET cum TRT - 2018

## TGT – Telugu

1. One of the following was founded by Gopala Krishna Gokhale

    1. Deccan Education Society
    **2. The Servants of India Society**
    3. Theosophical Society
    4. Arya Samaj

    క్రింది వానిలో గోపాలకృష్ణ గోఖలే స్థాపించిన సంస్థ

    1. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ
    **2. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ**
    3. థియొసాఫికల్ సొసైటీ (దివ్యజ్ఞాన సమాజం)
    4. ఆర్య సమాజ్

2. This planet that is known as ‘Red planet’

    1. Jupiter
    2. Saturn
    3. Venus
    **4. Mars**

    ‘అరుణ గ్రహం’ అని పేరుపొందిన గ్రహం

    1. బృహస్పతి
    2. శని
    3. శుక్రుడు
    **4. అంగారకుడు**

3. Department of Internal Security comes under this ministry

   1. Rural Development
   2. External Development
   3. Human Resource Development
   4. **Home Affairs**

   అంతర్గత రక్షణ వ్యవహారాల శాఖ ఈ మంత్రిత్వ శాఖ పరిధిలోనిది

   1. గ్రామీణ అభివృద్ధి
   2. విదేశీ వ్యవహారాలు
   3. మానవ వనరుల అభివృద్ధి
   4. **అంతర్గత వ్యవహారాలు**

4. The number of digits provided in Aadhaar card is

   ఆధార్‌కార్డులోని అంకెల సంఖ్య

   1. **12**
   2. 16
   3. 10
   4. 14

5. The layer which absorbs all the harmful UV-β radiations emanating from sun is

1. The earth crust layer
2. The carbon layer
3. **The ozone layer**
4. Iono layer

సూర్యుని నుండి వెలువడే ప్రమాదకర UV-β కిరణాలను శోషించుకునే పొర

1. భూ పటలము
2. కర్బన పొర
3. **ఓజోన్ పొర**
4. ఐనో పొర

6. The expanded form of GST

1. Goods and Spending Tax
2. Goods and Savings Tax
3. Goods and Sales Tax
4. **Goods and Services Tax**

GST ని విస్తరించి వ్రాయగా

1. వస్తువులు మరియు వ్యయముల పన్ను
2. వస్తువులు మరియు పొదుపుల పన్ను
3. వస్తువులు మరియు అమ్మకపు పన్ను
4. **వస్తువులు మరియు సేవల పన్ను**

7. The leading state in India in occurrences of mica pegmatites is

1. Rajasthan
2. Odisha
3. **Andhra Pradesh**
4. Bihar

మైకా పెగ్మటైట్స్ లభ్యతలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం

1. రాజస్థాన్
2. ఒడిషా
3. **ఆంధ్రప్రదేశ్**
4. బీహార్

8. The first Indian who got a Nobel Prize is

1. Sir C.V. Raman
2. **Rabindranath Tagore**
3. Hargobind Khorana
4. Subrahmanyan Chandrasekhar

నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు

1. సర్ సి.వి. రామన్
2. **రవీంద్రనాథ్ ఠాగూర్**
3. హరగోవింద్ ఖురానా
4. సుబ్రమణ్యన్ చంద్రశేఖర్

9. In Indian constitution the act provides for reducing voting age from 21 to 18 years by amending

**1. Article 326**

2. Article 276

3. Article 359

4. Article 334

ఓటరు అర్హత వయసును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గిస్తూ సవరణ చేయబడ్డ భారత రాజ్యాంగ అధికరణము

**1. 326 వ అధికరణము**

2. 276 వ అధికరణము

3. 359 వ అధికరణము

4. 334 వ అధికరణము

10. The following three states have been awarded the best performing states under AMRUT at the National Dissemination Workshop on Ease of Living Index, 2018 held in September 24, 2018

1. Tamil Nadu, Kerala and Karnataka

2. Andhra Pradesh, Assom and Tripura

3. Punjab, Haryana and Himachal Pradesh

**4. Andhra Pradesh, Odisha and Madhya Pradesh**

కింది వానిలో సెప్టెంబరు 24, 2018న జరిగిన “నేషనల్ డిస్సెమినేషన్ వర్క్‌షాప్ ఆన్ ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్ – 2018”లో AMRUT పథకం క్రింద ఉత్తమ పనితీరును కనబరిచిన మూడు రాష్ట్రాలు

1. తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక

2. ఆంధ్రప్రదేశ్, అస్సోం మరియు హిమాచల్‌ప్రదేశ్

3. పంజాబ్, హర్యానా మరియు హిమాచల్‌ప్రదేశ్

**4. ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు మధ్యప్రదేశ్**

11. The only person, who won the election of the president as an independent candidate in 1969 is

1. Dr. Zakir Hussain
2. **V.V. Giri**
3. B.D. Jatti
4. N. Sanjeeva Reddy

భారత రాష్ట్రపతి ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి 1969లో రాష్ట్రపతిగా ఎన్నికైన ఏకైక వ్యక్తి

1. డా. జాకీర్ హుస్సేన్
2. **వి.వి. గిరి**
3. బి.డి. జెట్టి
4. ఎన్. సంజీవరెడ్డి

12. The first man to set foot on moon was

1. **Neil Armstrong**
2. Edwin Aldrin
3. Marco Polo
4. Major Yuri Gagarin

చంద్రునిపై మొదట అడుగుపెట్టిన వ్యక్తి

1. **నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్**
2. ఎడ్విన్ ఆల్డ్రిన్
3. మార్కో పోలో
4. మేజర్ యూరి గగారిన్

13. The smallest bird in the world is

1. Ostrich
2. Albatross bird
3. **Humming bird**
4. Needle – tailed Swift

ప్రపంచంలో అతి చిన్న పక్షి

1. ఆస్ట్రిచ్
2. ఆల్‌బట్రాస్ పక్షి
3. **హమ్మింగ్ పక్షి**
4. నీడిల్ టెయిల్డ్ స్విఫ్ట్

14. The capital of Egypt is

1. Kabul
2. Jerusalem
3. **Cairo**
4. Juba

ఈజిప్టు రాజధాని

1. కాబూల్
2. జెరుసలేమ్
3. **కైరో**
4. జుబా

15. This is called as Land of Midnight Sun

1. Egypt
2. **Norway**
3. Thailand
4. Finland

అర్ధరాత్రి సూర్యుని దేశం అని పిలువబడే దేశం

1. ఈజిప్ట్
2. **నార్వే**
3. థాయ్‌లాండ్
4. ఫిన్లాండ్

16. The 75th anniversary of Azad Hind Government formed by Nethaji Subash Chandra Bose held in New Delhi on

1. 5th, September 2018
2. 12th, June 2018
3. 15th, August 2018
4. **21st, October 2018**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన 'అజాద్ హింద్ ప్రభుత్వం' యొక్క 75వ వార్షికోత్సవాన్ని న్యూఢిల్లీలో నిర్వహించిన రోజు

1. సెప్టెంబరు–5, 2018
2. జూన్–12, 2018
3. ఆగస్టు–15, 2018
4. **అక్టోబరు–21, 2018**

17. This is the symbol of peace

1. **White Flag**
2. Wheel
3. Lotus
4. Red Flag

క్రింది వానిలో శాంతికి చిహ్నం

1. **శ్వేత పతాకం**
2. చక్రము
3. కమలము
4. ఎరుపు పతాకం

18. The Father of Computers is

1. **Charles Babbage**
2. John Mc Carthy
3. Geoffrey Chancer
4. Adam Smith

'కంప్యూటర్ పిత' అని పేరొందినవారు

1. **చార్లెస్ బాబేజ్**
2. జాన్ మెక్ కార్తి
3. జెఫ్రీ ఛాన్సర్
4. ఆడం స్మిత్

19. Central Institute of Indian Languages is located at

1. Hyderabad
2. **Mysore**
3. Bengaluru
4. New Delhi

భారతీయ భాషల కేంద్రీయ సంస్థ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజస్) ఇక్కడ కలదు.

1. హైదరాబాదు
2. **మైసూరు**
3. బెంగళూరు
4. న్యూఢిల్లీ

20. The number of Cricket World Cups in one day internationals won by India are

ఒకరోజు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల ప్రపంచ కప్ పోటీలలో భారతదేశం గెలుపొందినవి

1. 4
2. 3
3. **2**
4. 5

# PERSPECTIVES

21. Identify the meaning for the word 'Grihasthashrama'

    1. Worshiping God
    2. Studying in Gurukula
    3. Leaving all pleasures of life
    4. **Leading a married life**

    'గృహస్థాశ్రమం' పదానికి సరైన అర్థాన్ని సూచించేది

    1. భగవంతుని పూజించటం
    2. గురుకులాల్లో విద్యాభ్యాసం
    3. జీవిత సౌఖ్యాలకు దూరంగా ఉండటం
    4. **వైవాహిక జీవితాన్ని గడపడం**

22. 'Tripeettikas' are the preachings of

    1. Vardhamana
    2. **Buddha**
    3. Adishankaracharya
    4. Ramanuja

    'త్రిపీటకాలు' వీరి బోధనలు

    1. వర్ధమానుడు
    2. **బుద్ధుడు**
    3. ఆదిశంకరాచార్యుడు
    4. రామానుజుడు

23. 'It contains a record of all money transactions that are being carried through from day to day in the school.'

**1. Cash Book**

2. Ledger

3. Contingency Register

4. Remittance Book

పాఠశాలల్లో రోజువారీ జరిగే నగదు లావాదేవీలకు చెందిన వివరాలు ఈ రికార్డులో నమోదు చేయబడతాయి.

**1. క్యాష్ పుస్తకము**

2. లెడ్జర్

3. ఆకస్మిక ఖర్చుల పుస్తకం (కంటిజెన్సీ రికార్డు)

4. జమ వివరాల పుస్తకం (రెమిటెన్సీ రికార్డు)

24. A school calendar should contain all the items except-

1. All types of holidays

**2. Details of leave, promotion, superannuation of teachers and other staff**

3. Dates of public and school examinations

4. Dates of meeting of School Committees, Teachers associations, local excursions, school tournament

పాఠశాల క్యాలండర్ లో చేర్చదగని అంశం

1. అన్ని రకాల సెలవులు

**2. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి సంబంధించిన సెలవులు, ప్రమోషన్లు, పదవీ విరమణ వివరములు**

3. పబ్లిక్ మరియు పాఠశాల పరీక్షల తేదీలు

4. స్కూలు, కమిటీలు, టీచర్ అసోసియేషన్లు, స్థానిక విహార యాత్రలు, పాఠశాల పోటీల సమావేశాల తేదీలు

25. This is a democratic value

1. Intolerance
2. Social insensitiveness
3. Self-consciousness
4. **Fellow- Feeling**

ప్రజాస్వామిక విలువ

1. అసహనము (Intolerance)
2. సామాజిక సున్నితత్వం లేకుండుట (Social insensitiveness)
3. స్వీయస్పృహ (Self-consciousness)
4. **తోటివారనే భావన (Fellow- Feeling)**

26. ‘Badiki Vastha’ is a/an

1. Cleanliness programme in school
2. Scholarship programme for girls
3. Award given to children for good attendance in schools
4. **Bicycle Distribution programme for school students**

‘బడికి వస్తా’ అనేది ఈ కార్యక్రమము

1. పాఠశాలలో పరిశుభ్రతా కార్యక్రమం
2. బాలికలకు స్కాలర్‌షిప్ కార్యక్రమం
3. పిల్లలు పాఠశాలల్లో నిరంతర హాజరుకు ఇచ్చే ప్రోత్సాహకం
4. **విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం**

27. This is a form of 'information' in RTI Act 2005

1. Electricity Bills
2. Doctor's Prescriptions
3. **Log Books**
4. Dictionary

సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఈ కింది వానిలో దేనిని సమాచారంగా పరిగణిస్తారు

1. విద్యుత్తు బిల్లులు
2. డాక్టరిచ్చే మందుల జాబితా
3. **లాగ్ (బుక్కులు) పుస్తకాలు**
4. నిఘంటువు

28. As per RTE Act 2009, if the class strength goes above 150 children the number of teachers to be appointed

1. Four
2. Three
3. Three plus one head teacher
4. **Five plus one head teacher**

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం, తరగతిలో 150 మంది పిల్లలకంటే ఎక్కువ వుంటే నియమించాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య

1. నలుగురు
2. ముగ్గురు
3. ముగ్గురు మరియు ఒక ప్రధాన ఉపాధ్యాయుడు
4. **ఐదుగురు మరియు ఒక ప్రధాన ఉపాధ్యాయుడు**

29. India has signed the Convention on the Rights of the Child (CRC). The most important principles of this Convention are

1. **rights to participation, the right to organisation, and the right to information**
2. rights to education, the right to organisation, and the right to information
3. rights to participation, the right to equality, and the right to information
4. rights to participation, right to education, and the right to information

భారతదేశం బాలలహక్కుల ఒడంబడికపై సంతకం చేసింది. ఈ ఒడంబడికలోని అతి ముఖ్యమైన సూత్రాలు

1. **పాల్గొనే హక్కు, వ్యవస్థీకరణ హక్కు మరియు సమాచార హక్కు**
2. విద్యాహక్కు, వ్యవస్థీకరణ హక్కు మరియు సమాచార హక్కు
3. పాల్గొనే హక్కు, సమానత్వం హక్కు మరియు సమాచార హక్కు
4. పాల్గొనే హక్కు, విద్యాహక్కు, మరియు సమాచార హక్కు

30. Read the given sentences. Identify the one that is significant with respect to these sentences

- Accept difference… celebrate diversity.
- Make provisions- not restrictions; adjust to the needs of the child.
- Learning together is beneficial for every child.

1. Provision of vocational education
2. **Provision of Inclusive education**
3. Provision of Non-Formal education
4. Provision of bridge courses

ఇచ్చిన వాక్యాలను చదవండి. ఈ కింది వాక్యాలకు సంబంధించి ప్రముఖమైనది

- వ్యత్యాసం అంగీకరించు .... వైవిద్యాలను వేదుక చేసుకోవడం
- అవకాశాలు కలుగజేయి ..... నియంత్రణలు కాదు, పిల్లల అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేసుకో
- కలిసి నేర్చుకోవడం ప్రతీ ఒక్క విద్యార్థికి లాభదాయకం

1. వృత్తి విద్యకు అవకాశం
2. **సమ్మిళిత విద్యకు అవకాశం**
3. అనియత విద్యకు అవకాశం
4. బ్రిడ్జ్ కోర్సుకు అవకాశం

# Classroom Implications of Educational Psychology

31. Students who do not like Science exhibition, shows their

    1. Low Intelligence
    2. Learning difficulty
    **3. Attitude**
    4. Personality

    విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను ఇష్టపడని విద్యార్థులు ప్రదర్శించేది, వారి

    1. తక్కువ ప్రజ్ఞ
    2. అభ్యసనా కాఠిన్యత
    **3. వైఖరి**
    4. మూర్తిమత్వము

32. As per Maslow's theory of Hierarchy of needs this is a lower order need

    1. Belonging and love need
    **2. Safety need**
    3. Esteem need
    4. Self actualization need

    మాస్లో – అవసరాల అనుక్రమణ సిద్ధాంతం ప్రకారం దిగువశ్రేణి అవసరం

    1. ప్రేమసంబంధిత అవసరము
    **2. భద్రత అవసరము**
    3. గౌరవ అవసరము
    4. స్వీయసిద్ధి అవసరము

33. An indirect method to measure interest

1. **Sociometry**
2. Questioning
3. Check list
4. Interviewing

వైఖరుల మాపనంలో పరోక్ష పద్ధతి

1. **సాంఘికమితి**
2. ప్రశ్నించడం
3. శోధన సూచిక
4. ఇంటర్వ్యూ చేయడం

34. Self smart people have this type of intelligence

1. Inter personal Intelligence
2. **Intra personal Intelligence**
3. Mathematical logical Intelligence
4. Verbal language Intelligence

'స్వీయనేర్పరులు' ఈ రకపు ప్రజ్ఞను కలిగి ఉంటారు.

1. వ్యక్త్యంతర ప్రజ్ఞ
2. **వ్యక్త్యంతర్గత ప్రజ్ఞ**
3. గణిత తార్కిక ప్రజ్ఞ
4. శాబ్దిక భాషాసంబంధ ప్రజ్ఞ

35. This type of learning is demonstrated through memory and task performance

1. Generalisation learning
2. Factual learning
3. **Procedural learning**
4. Association learning

స్మృతి, కార్య నిష్పాదన ద్వారా ఈ అభ్యసనను ప్రదర్శించవచ్చు.

1. సాధారణీకరణ అభ్యసనం
2. వాస్తవిక అభ్యసనం
3. **క్రమయుత అభ్యసనం**
4. సంసర్గ అభ్యసనం

36. Purposeful forgetting is also called as

1. Inhibition
2. Dis-use
3. Physical or Mental shock
4. **Repression**

కావాలని మర్చిపోవడాన్ని ఇలా అంటారు

1. అవరోధం
2. అనుపయోగం
3. శారీరక లేక మానసిక అగాధం
4. **దమనం**

37. In this model regular teacher takes the assistance of resource teacher to satisfy the different needs of children

1. Itinerant teaching model
**2. Resource model**
3. Dual teaching model
4. Distance learning model

ఈ నమూనాలో రెగ్యులర్ ఉపాధ్యాయుడు భిన్న అవసరాలుగల పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రత్యేక ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకొంటారు.

1. సంచారక బోధన నమూనా
**2. వనరుల నమూనా**
3. ద్వంద్వ బోధన నమూనా
4. దూర అభ్యసన నమూనా

38. Learner uses reasoning and questioning methods in this type of learning style

**1. Understanding learner**
2. Self expressive learner
3. Interpersonal learner
4. Mastery style learner

ఈ రకపు అభ్యసనాశైలిలో అభ్యాసకులు వివేచన, ప్రశ్నించడం అనే పద్ధతులు ఉపయోగిస్తారు.

**1. అవగాహన చేసుకొనే అభ్యాసకుడు**
2. స్వీయ వక్తీకరణ అభ్యాసకుడు
3. అంతర్వ్యక్తిక అభ్యాసకుడు
4. ప్రావీణ్యశైలి అభ్యాసకుడు

39. Trait model is proposed by

1. Daniel Goleman
**2. K.V. Petrides**
3. Peter Salovey
4. John Mayer

'లక్షణ నమూనా'ను ప్రతిపాదించినవారు

1. డానియల్ గోల్‌మన్
**2. కె. వి. పెట్రైడ్స్**
3. పీటర్ సలోవె
4. జాన్ మేయర్

40. These learners learn effectively in silent atmosphere

1. Tactile learners
**2. Auditory learners**
3. Kinesthetic learners
4. Visual learners

ఈ అభ్యాసకులు నిశబ్ద వాతావరణంలో సమర్థవంతంగా నేర్చుకొంటారు

1. స్పర్శేంద్రియ అభ్యాసకులు
**2. శ్రవణ అభ్యాసకులు**
3. చలన అభ్యాసకులు
4. దృశ్యమాన అభ్యాసకులు

# TELUGU CONTENT

41. కింది పాఠాలను సంబంధించిన ప్రక్రియలతో జతపర్చండి.

| | | | |
|---|---|---|---|
| (అ) | మేముసైతం | (క) | కాల్పనికవ్యాసం |
| (ఆ) | మనభాషలు | (ఖ) | ఆత్మకథ |
| (ఇ) | కళ్ళుండీ చూడలేక | (గ) | సంభాషణ |
| (ఈ) | నేనైతే | (ఘ) | లేఖ |

1. అ–గ; ఆ–ఘ; ఇ–ఖ; ఈ–క

**2. అ–ఘ; ఆ–గ; ఇ–ఖ; ఈ–క**

3. అ–క; ఆ–గ; ఇ–ఘ; ఈ–ఖ

4. అ–ఘ; ఆ–ఖ; ఇ–క; ఈ–గ

42. కింది పదాలను సరైన పద్యపాద క్రమంలో అమర్చండి.

(అ) పాఱిరె

(ఆ) భయవిద్ధాత్ములై

(ఇ) వేవేగంబున

(ఈ) శంఖమొత్తిన

1. ఆ, ఇ, ఈ, అ

2. ఈ, అ, ఆ, ఇ

**3. ఇ, ఈ, ఆ, అ**

4. అ, ఈ, ఇ, ఆ

43. దాశరథి కృష్ణమాచార్యుల రచన కానిది

1. గాలిబ్‌గీతాలు

**2. రత్నప్రభ**

3. అమృతాభిషేకం

4. రుద్రవీణ

44. "పౌలోమి" అనే పేరుగలవారు

**1. శచీదేవి**

2. సత్యభామ

3. అదితి

4. రుక్మిణి

45. "కర్మభూమియగు నఖండ భారతమహా
క్షితిని నెగురు ప్రగతి కేతనమ్ము" అని అన్న కవి

1. రాయప్రోలు సుబ్బారావు

2. గుర్రం జాషువా

3. పాలా వేంకటసుబ్బయ్య

**4. జ్ఞానానందకవి**

46. “శ్రీవాణీ గిరిజాశ్చిరాయ దధతో వక్షోముఖాంగేషు” ఇందులోని అలంకారం

1. పర్యాయాలంకారం
2. విభావనాలంకారం
3. **యథాసంఖ్యాలంకారం**
4. పరికరాలంకారం

47. మమ్మటుడి దృష్టిలో శక్తి, నిపుణత, అభ్యాసము అనునవి

1. రసహేతువులు
2. కావ్యప్రయోజనములు
3. **కావ్యహేతువు**
4. కావ్యాత్మ

48. “సాహిత్యావలోకనం” అను గ్రంథాన్ని అంకితం పొందింది

1. మధురాంతకం రాజారాం
2. సింగమనేని నారాయణ
3. సొదుం రామ్మోహన్
4. **రాచమల్లు రామచంద్రారెడ్డి**

49. ఒక విద్యార్థిని తన మిత్రుని మంచిగుణాలను చెప్పమనడం ఈ విద్యాప్రమాణానికి చెందినది

1. వినడం – మాట్లాడటం
2. సృజనాత్మకత
3. **ప్రశంస**
4. స్వీయరచన

50. "నిదాఘం" అనే పదానికి అర్థం

1. **వేసవి**
2. చీకటి
3. ఉద్ధతి
4. సమూహం

51. చిగురు అను పదానికి పర్యాయపదాలు

1. చిట్టిఆకు, కిరకము
2. **పల్లవము, కిసలయము**
3. పత్రము, కిరాటిక
4. పర్ణము, కిచ్చిలి

52. “అనిమిషులు” అనే పదానికి వ్యుత్పత్తి

1. నిమి సంతానం కానివారు
**2. రెప్పపాటు లేనివారు**
3. నిమిషంలో ముల్లోకాలు సంచరించేవారు
4. మిషతో దూషించేవారు

53. “చిత్తరువు” అనే మాటకు ప్రకృతి

1. చిత్తము
2. చైత్రమాసము
**3. చిత్రము**
4. ఛిద్రము

54. “చతుర్ముఖ పారాయణం” అనే జాతీయాన్ని ఈ అర్థంలో వాడతారు.

**1. పేకాట**
2. మధుసేవనం
3. ధూమపానం
4. చదరంగం

55. ఏ మాత్రం పొసగని విషయాలు చెప్పేటప్పుడు ఈ సామెతని ఉపయోగిస్తారు.

1. ఇసుక తక్కెడ పేడ తక్కెడ
2. ఎద్దుల్లేని సేద్యం చద్దుల్లేని పయనం
3. **రామాయణంలో పిడకల వేట**
4. శుష్కప్రియాలు, శూన్యహస్తాలు

56. "గుడినిండ ముత్యాలు గుడికి బీగం" ఈ పొడుపుకథకు విడుపు

1. గుడిగంటలు
2. ఉల్లిగడ్డ
3. క్యాబేజీ
4. **దానిమ్మపండు**

57. 'శరము' అను పదానికి నానార్థాలు

1. బాణము, గాలి, నికేతం
2. **ఆశుగము, రెల్లు, నీరు**
3. అమ్ము, దర్దురం, షండం
4. కార్ముకం, నలిరేగు, వీడు

58. "సాగరఘోష" కావ్య కృతిభర్త

1. గరికిపాటి నరసింహారావు
2. సరస్వతీదేవి
3. వేంకటేశ్వరుడు
4. **ఆదిశంకరాచార్యులు**

59. కింది వాటిలో సరికాని జత

1. ఆయేమీ – యడాగమసంధి
2. లంఘనోత్పత్తి – గుణసంధి
3. **రాజౌనా – వృద్ధిసంధి**
4. పదాబ్జం – సవర్ణదీర్ఘసంధి

60. వయః + పరిమితి =

1. **వయః పరిమితి**
2. వయ పరిమితి
3. వయస్పరిమితి
4. వయప్పరిమితి

61. కింది వరుసల్లో పరస్పర సంబంధం గల వాటిని గుర్తించండి

| మొదటివరుస | | రెండోవరుస | |
|---|---|---|---|
| (అ) | ఆబాలగోపాలం | (క) | ద్వంద్వసమాసం |
| (ఆ) | కూటాగ్రము | (ఖ) | అవ్యయీభావ సమాసం |
| (ఇ) | నలుదెసలు | (గ) | షష్ఠీతత్పురుష సమాసం |
| (ఈ) | సూర్యచంద్రులు | (ఘ) | ద్విగుసమాసం |

1. అ – క , ఆ – గ , ఇ – ఘ ఈ – ఖ

**2. అ – ఖ , ఆ – గ , ఇ – ఘ ఈ – క**

3. అ – ఖ , ఆ – క , ఇ – గ ఈ – ఖ

4. అ – ఘ , ఆ – క , ఇ – ఖ ఈ – క

62. పుంప్వాదేశసంధికి ఉదాహరణ కానిది

**1. పులుపు కాయలు**

2. నీలపుగండ్లు

3. సరసపు తోట

4. ముత్తెపు సరులు

63. అవధారణ పూర్వపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ

1. ముఖకమలం

2. చిగురుకేలు

3. పురుషవరుడు

**4. ప్రకృతిరంగం**

64. ‘వర్గయుక్కులు’ అనగా

1. వర్గములోని రెండు, ఐదు అక్షరాలు

2. వర్గములోని ఒకటి, నాలుగు అక్షరాలు

**3. వర్గములోని రెండు, నాలుగు అక్షరాలు**

4. వర్గములోని ఒకటి, మూడు అక్షరాలు

65. విభక్తి లోపింపని సమాసమునకు గలపేరు

**1. అలుక్సమాసము**

2. అవ్యయీభావసమాసము

3. అవధారణా పూర్వపదకర్మధారయ సమాసము

4. అవయవి సమాసము

66. చిన్నయసూరి దృష్ట్యా తెలుగు భాషలో వీటికి వ్యవహారం లేదు

1. మిత్రాదులు

2. వృద్ధాదులు

3. ఋత్విగాదులు

**4. భవచ్ఛత్రాదులు**

67. "తెలుగు జాతీయాలు పర్యాయపదకోశం" కూర్చిన వారు

1. జి. ఎన్. రెడ్డి
**2. మూలె విజయలక్ష్మి**
3. రవ్వా శ్రీహరి
4. కోలవెన్ను మలయవాసిని

68. కింది వరుసల్లో పరస్పర సంబంధం గల అంశాలను గుర్తించండి

| <u>మొదటివరుస</u> | | <u>రెండోవరుస</u> | |
|---|---|---|---|
| (అ) | ఇతే | (క) | భావార్థకం |
| (ఆ) | తూ | (ఖ) | అప్యర్థకం |
| (ఇ) | అటం | (గ) | చేదర్థకం |
| (ఈ) | ఇనా | (ఘ) | శత్రర్థకం |

1. అ – ఖ ఆ – ఘ ఇ – గ ఈ – క
2. అ – గ ఆ – క ఇ – ఘ ఈ – ఖ
**3. అ – గ ఆ – ఘ ఇ – క ఈ – ఖ**
4. అ – క ఆ – ఖ ఇ – గ ఈ – ఘ

69. "చల్లకు వచ్చి ముంత దాచటం ఎందుకు". ఇక్కడ 'చల్లకు' అను మాటలోని 'కు' అను ప్రత్యయం ఈ అర్థంలో ప్రయక్తమయింది.

**1. ప్రయోజనార్థం**

2. స్వామ్యార్థం

3. దానార్థం

4. కాలార్థం

70. కింది రెండు వరుసల్లో పరస్పర సంబంధం గల అంశాలను గుర్తించండి

| మొదటివరుస | | రెండోవరుస | |
|---|---|---|---|
| (అ) | ఆంధ్రాషెల్లీ | (క) | పాలా వెంకటసుబ్బయ్య |
| (ఆ) | కాదంబరి | (ఖ) | యార్లగడ్డ బాలగంగాధరరావు |
| (ఇ) | ఇంటి పేర్లు | (గ) | దేవులపల్లి కృష్ణశాస్త్రి |
| (ఈ) | శ్రీశైలప్రభ | (ఘ) | మీసరగండ విశ్వరూపాచారి |

1. అ – గ ఆ – క ఇ – ఖ ఈ – ఘ

2. అ – ఖ ఆ – ఘ ఇ – క ఈ – గ

3. అ – ఘ ఆ – ఖ ఇ – గ ఈ – క

**4. అ – గ ఆ – ఘ ఇ – ఖ ఈ – క**

71. కింది వాటిల్లో సరికాని జత

1. జ్వాలమ్మగుడి – అంపకం

**2. చంద్రం – ఊతకర్ర**

3. రాములు – ఎచ్చరిక

4. గవిరి – కుంకుడాకు

72. మత్తకోకిల వృత్తములోని మొదటి గురువును రెండు లఘువులు చేయగా వచ్చు వృత్తము

1. స్రగ్ధర
2. మహాస్రగ్ధర
3. **తరళము**
4. మానిని

73. ల, ర వర్ణములతో కూడిన డకారము కేవల డకారములో ప్రాస చెల్లుననుట ఈ ప్రాసము

1. వికల్ప ప్రాస
2. సంయుత ప్రాసము
3. **ఉభయ ప్రాసము**
4. సమప్రాసము

74. అ, య, హ లకు పరస్పరం యతి చెల్లుట

1. **సరసయతి**
2. గూఢస్వరయతి
3. ఎక్కటియతి
4. తద్భవ వ్యాజయతి

75. కింది వాటిలో సరైన జత గుర్తించండి

1. శక్వరి – మణిమాల
2. సంకృతి – అపరాజితము
3. ప్రకృతి – సరసిజము
4. **పంక్తి – మయూరసారి**

76. కింది రెండు వరుసల్లో పరస్పరం సంబంధం గల అంశాలను గుర్తించండి

| మొదటివరుస | | రెండోవరుస | |
|---|---|---|---|
| (అ) | తోటకము | (క) | య – య – య – య గణాలు |
| (ఆ) | భుజంగప్రయాతము | (ఖ) | ర –ర – ర – ర గణాలు |
| (ఇ) | ద్రుతవిలంబితము | (గ) | స – స– స– స గణాలు |
| (ఈ) | స్రగ్విణీ | (ఘ) | న – భ – భ – ర గణాలు |

1. **అ – గ ఆ – క ఇ – ఘ ఈ – ఖ**
2. అ – ఘ ఆ – గ ఇ – క ఈ – ఖ
3. అ – క ఆ – ఖ ఇ – ఘ ఈ – గ
4. అ – గ ఆ – క ఇ – ఖ ఈ – ఘ

77. “ఓ రాజా! అమృతము నీ మాటలయందుండగా భ్రాంతులు దానిని చంద్రుని యందు వెదుకుచున్నారు” ఈ వాక్యంలో గల అలంకారం

**1. సాపహ్నవాతిశయోక్తి**

2. సంబంధాతిశయోక్తి

3. భేదకాతిశయోక్తి

4. అత్యంతాతిశయోక్తి

78. కింది వాటిలో ఆశ్వాసాంతగద్య లేని ప్రబంధం

1. విజయవిలాసం

**2. ఆముక్తమాల్యద**

3. శృంగార నైషదం

4. పారిజాతాపహరణం

79. “మన్మథా గెలువబడ్డావు, నామనసులో త్రిలోచనుడు ఉన్నాడు”. ఈ వాక్యంలోని అలంకారం

1. అర్థాంతరన్యాసం

2. సహోక్తి

3. అపహ్నుతి

**4. కావ్యలింగం**

80. "నీ ముక్కున ఉన్న బులాకి ముత్యం పెదవి కాంతి చేత పద్మరాగం అయింది" ఇందులో ఉన్న అలంకారం

1. రత్నావళి
2. ఛేకోక్తి
3. ఆక్షేపం
4. **తద్గుణం**

81. "భూత పిశాచాల్ బొబ్బరిల్లినవి" అన్న కవి

1. గుర్రం జాషువా
2. **శ్రీరంగం నారాయణ బాబు**
3. శ్రీరంగం శ్రీనివాసరావు
4. కుందుర్తి ఆంజనేయులు

82. "ఎక్కడి గొంగళి అక్కడనే" పాఠ్యాంశంలో 'రాముడు' పాత్ర

1. దరఖాస్తుదారు
2. క్లర్కు
3. రాజకీయ నాయకుడు
4. **ప్యూను**

83. నన్నెచోడుడు పేర్కొన్న అష్టాదశవర్ణనలలో ఒకటైన "ఉద్వాహ" అనగా

1. సీమంతము
2. **వివాహము**
3. ఉద్యానవనవిహారము
4. పుత్రోదయము

84. కిందివాటిలో వృషాధిపశతకమునకు సంబంధించిన సరైన అంశాలు

అ) ఈ శతకములోని పద్యాల సంఖ్య 108
ఆ) మకుటనియమం, సంఖ్యానియమం గల మొదటిశతకం
ఇ) బసవా బసవా వృషాధిప అనునది మకుటం
ఈ) ఇందలి పద్యాలు సజాతీయ వృత్తాలు

1. **అ, ఆ, ఈ**
2. ఆ, ఈ మాత్రమే
3. అ, ఆ, ఇ
4. ఆ, ఇ, ఈ

85. "భువనవిజయాఖ్య సంస
ద్భువన స్థితభద్రపీఠిc బ్రాజ్ఞుల గోష్ఠిన్ ..... ఈ పద్యంగల ప్రబంధం

1. ఆముక్తమాల్యద
2. **మనుచరిత్ర**
3. వసుచరిత్ర
4. పారిజాతాపహరణం

86. దూబగుంట నారాయణ రచించిన పంచతంత్ర కృతి భర్త

1. హరిహరనాథుడు
2. రామదేవ పండిత మహా ప్రధాని
3. దాక్షారామ భీమేశ్వరుడు
**4. బసవరాజు**

87. "ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధము" ను రచించిన కవి

1. ఎడపాటి ఎర్రన
**2. బొడ్డుచెర్ల చిన తిమ్మయ**
3. అందుగుల వెంకయ్య
4. రేవణూరి వేంకటాచార్యుడు

88. స్వర్గలోక నివాసార్హత లేదని ఇంద్రునిచే చెప్పబడినది.

1. లులాయము
**2. సారమేయము**
3. కుక్కుటము
4. అజగరము

89. దిగంబర కవులలో ఒకరైన భైరవయ్య అసలు పేరు

**1. మన్‌మోహన్ సహాయ్**

2. మానేపల్లి హృషీకేశవరావు

3. యాదవరెడ్డి

4. కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు

90. చలం రచించిన “చిత్రాంగి” రచన ఈ ప్రక్రియకు చెందినది

1. నవల

**2. నాటకం**

3. కథానిక

4. గేయకవిత

91. “సామాజిక జీవితాన్ని స్ఫురింపజేసే సాహిత్య ప్రక్రియ నవల” అని నిర్వచించిన వారు

1. మొదలి నాగభూషణశర్మ

2. పుల్లాభొట్ల వేంకటేశ్వర్లు

3. బొడ్డపాటి వేంకట కుటుంబరావు

**4. ఆర్. యస్. సుదర్శనం**

92. “తల్లిదండ్రుల అజ్ఞానానికి బలియైన సంతానం గురించి కొంచెం ఆలోచించమంటున్నాను”. ఈ మాటలు వీరు వీరితో అన్నవి

1. **రఘు వీరయ్యతో**
2. వీరయ్య తిరుపతయ్యతో
3. తిరుపతయ్య మల్లయ్యతో
4. మల్లయ్య రఘుతో

93. “ప్రబంధాలలోని పదప్రయోగ పద్ధతి” పై పరిశోధన చేసిన వారు

1. ముదిగంటి సుజాతారెడ్డి
2. కోవెల సంపత్కుమారాచార్య
3. **రావిభారతి**
4. అంతటి నరసింహం

94. ఆంధ్రులు అందమైనవారనీ, ఆహారవిహార ప్రియులని అభివర్ణించిన గ్రంథం

1. **కువలయమాల**
2. గాథాసప్తశతి
3. బృహత్కథ
4. కథాసరిత్సాగరం

95. తెలుగులో వలె వ్యతిరేకక్త్వార్థక ప్రత్యయం 'అక' కలిగిన మరొక మధ్య ద్రావిడభాష

1. గోండీ
2. గదబ
**3. పర్జీ**
4. పెంగొ

96. కింది వాటిలో తత్సమ తద్భవ మిశ్రణమైన రూపం

1. కణ్ణసామి
**2. ఘనరాచమణి**
3. వేణవోజన్ను
4. గణ్ణభైరవ

97. "వర్షించె" పదాన్ని "వరుషించె"గా ఉచ్చరించటంలోని ధ్వనిమార్పు

1. వర్ణనాశము
2. వర్ణవ్యత్యయం
3. లోపదీర్ఘత
**4. స్వరభక్తి**

98. బూదరాజు రాధాకృష్ణ రచించని గ్రంథం

1. వాడుక మాటలు – మాటల వాడుక

**2. నుడి నానుడి**

3. మాటలు మూటలు

4. పురాతన నామకోశం

99. కింది పదాలలో అర్థాపకర్షకు ఉదాహరణలు

(అ) సభ్యులు

(ఆ) కైంకర్యం

(ఇ) ఛాందసుడు

(ఈ) అవధాని

1. అ, ఆ

2. ఆ, ఈ

**3. ఆ, ఇ**

4. అ, ఈ

100. కింది వాటిలో పూర్తిగా మాండలిక భాషలో వచ్చిన నవలలు

1. వెలుగూ వెన్నెలా గోదారీ, పిల్ల తెమ్మెర

2. పాకుడు రాళ్ళు, నైమిశారణ్యం

3. చివరకు మిగిలేది, మీనాంబిక

**4. రంగవల్లి, ముత్యాలపందిరి**

101. సుందరమైన వస్తువులను చూచి జుగుప్స కలిగినట్లు చెప్పుటలోగల రసాభాసము

1. భయానకాభాసము

2. రౌద్రాభాసము

**3. బీభత్సాభాసము**

4. వీరాభాసము

102. గాద్గద్యము, వైవర్ణ్యము అనునవి

1. స్థాయి భావాలు

**2. సాత్త్విక భావాలు**

3. అవస్థలు

4. అర్థ ప్రకృతులు

103. "శబ్దార్థయోర్యథావత్సహభావేన విద్యా సాహిత్య విద్యా" (సముచితమైన శబ్దార్థాల కలయిక గల విద్య సాహిత్య విద్య) అన్న ఆలంకారికుడు

1. ఆనందవర్ధనుడు

2. హేమచంద్రుడు

3. అభినవగుప్తుడు

**4. రాజశేఖరుడు**

104. “చతుర్వర్గ వ్యుత్పత్తేరపి ఆనందయేవ పార్యంతికం ముఖ్యం ఫలమ్
(నాలుగు పురుషార్థాల వ్యుత్పత్తి కంటె ఆనందమే కావ్యం యొక్క
పరమ ప్రయోజనం) అని కావ్య ప్రయోజనాన్ని పేర్కొన్న ఆలంకారికుడు

**1. అభినవగుప్తుడు**

2. ధనంజయుడు

3. విశ్వేశ్వరుడు

4. భోజుడు

105. కింది వాటిలో అర్థోపక్షేపకము కానిది

1. చూళిక

2. విష్కంభము

**3. ప్రకరి**

4. అంకాస్యము

106. సారంగధర చరిత్రకు దీపాల పిచ్చయ్యశాస్త్రి వ్రాసిన వ్యాఖ్య

1. భావప్రకాశిక

2. సురభి

**3. జితకాశి**

4. శరదాగమ

107. కర్ణాటక సంగీత త్రిమూర్తులలో లేనివారు

1. త్యాగరాజు
2. ముత్తుస్వామి దీక్షితులు
3. **రామదాసు**
4. శ్యామశాస్త్రి

108. "సుందర తెలుంగు" అని తెలుగు భాషను కొనియాడిన తమిళకవి

1. సాత్తనార్
2. **సుబ్రహ్మణ్యభారతి**
3. తిరువళ్ళువార్
4. అప్పయ్య దీక్షితులు

109. గుర్వవసాయి యగు పద్యంబు తుదను

1. **స్వత్వంబులేదు**
2. స్వత్వంబగు
3. లోపంబు విభాషనగు
4. సంశ్లేషంబగు

110. "త్రికంబు మీఁది యసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు"
ఈ సూత్రంగల బాలవ్యాకరణ పరిచ్ఛేదము

1. సంజ్ఞా పరిచ్ఛేదము
2. ఆచ్ఛిక పరిచ్ఛేదము
**3. సమాస పరిచ్ఛేదము**
4. సంధి పరిచ్ఛేదము

111. కింది వాటిలో నల్లాదులలో చేరనిది

1. పచ్చ
2. తిన్న
3. తెల్ల
**4. బల్ల**

112. బాలవ్యాకరణం రీత్యా "ఊయి"కి బహువచనం కాదగినది

1. ఊలులు
2. ఊళ్ళు
**3. ఊలు**
4. ఊయిలు

113. డుమంతము అనగా

**1. డుజ్వర్ణకమునకు ప్రకృతి అయినది**

2. డుజ్వర్ణకముతో కూడి యున్న పదము

3. డుజ్జుఅయిన మహద్వాచకము

4. డుజ్జులోపము లేని పదము

114. రై, గ్లౌ శబ్దములకు విభాషగా వచ్చునది

1. ఔత్వము

2. ఇత్వము

3. అత్వము

**4. ఓత్వము**

**కింది గద్యమును చదివి 115, 116, 117 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

"ఒక నింబ వృక్షంబు మీఁద బక మిథునంబు చేరి వాసంబు చేయుచుండు. అంతం గొంత కాలంబునకు బకాంగన గర్భంబు దాల్చి తన భర్తతోడ నేఁగి యక్కడక్కడం జిదుగులు ముక్కునం గఱచికొనివచ్చి గూఁడు పన్నికొని యండంబులిడి పొదిగి బోదలం గావించి యేదచు నొక్కనాఁడు తన పెనిమిటి కిట్లనియె. "వినరుగా? నేఁడొక విహంగమాంగన చెప్పవింటి. తొల్లి యీ వృక్షంబు మీఁదం బక్షుల నేకంబులు వసించుచుండ వాని పిల్లలనెల్ల యీ క్రింది పుట్టలోని కాలభుజగంబు భక్షించిపోవదాని రాయిడిం బడంజాలక యీ పులుంగులెల్ల వలస పోయెనట."

115. పై గద్యములో 'రాయిడి' అను పదానికి గల అర్థం

**1. ఉపద్రవం**

2. నోరు

3. చూపు

4. రాక

116. విహంగమాంగన పదాన్ని విడదీయగా

1. విహంగము + అంగన

**2. విహంగమ + అంగన**

3. విహంగ + మాంగన

4. విహంగమ + ఆంగన

117. పై గద్యంలో 'పక్షి' అనే అర్థం వచ్చే పదాలు

1. చిదుగులు, భుజగములు

2. అంగన, మిథునం

3. పెనిమిటి, అంగన

**4. విహంగము, పులుంగు**

**కింది పద్యమును చదివి 118, 119, 120 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.**

అంతంగౌంతేయుఁడత్యాయత భుజుఁడు నరుండల్గి పాంచాలు దంతి
ధ్వాంతంబున్ వాని వాహోత్తమ తుహిన తతిం దద్భటోదార తారా
సంతానంబున్ శరాంశూచ్చయ విభవమునన్ శాంతిఁబొందించి యుద్య
ద్ధ్వాంతారాతి ప్రభుండై తనరుచు వెలిఁగెన్ దద్రణవ్యోమ వీథిన్

118. ఈ పద్యంలో "వాహోత్తమ" అనే పదానికి అర్థం

**1. శ్రేష్ఠమైన అశ్వము**

2. శ్రేష్ఠమైన గజము

3. శ్రేష్ఠమైన చతురంతయానము

4. శ్రేష్ఠమైన ఖడ్గము

119. ఈ పద్యంలో గల అలంకారం

**1. రూపకం**

2. అపహ్నుతి

3. విభావన

4. సమాసోక్తి

120. ఈ పద్యం ఈ వృత్తానికి చెందినది.

1. భద్రకము

**2. స్రగ్ధర**

3. క్రౌంచపదము

4. మంగళమహాశ్రీ

# METHODOLOGY

121. "వినిమయానికి, పరస్పర సహకారానికి ఉపయోగపడే వాగ్రూపమైన శబ్ద సంకేత సముదాయమే భాష" అని నిర్వచించిన భాషావేత్త

   1. హాకెన్
   2. రామచంద్రవర్మ
   3. ఎడ్వర్డ్ సపీర్
   **4. స్టర్ట్‌వర్ట్**

122. ధ్వనులకు, భావములకు ఏ విధంగా సంబంధం ఏర్పడిందో చెప్పే సిద్ధాంతాన్ని తెలియజేసేవాదం

   1. టట్ టట్ వాదం
   2. యోహిహో వాదం
   3. **భౌ బౌ వాదం**
   4. డింగ్ డాంగ్ వాదం

123. 'మాట్లాడే భాషతో పొంతన లేకపోవడం' – ఈ లక్షణంగా గల భాష

   **1. గ్రాంథిక భాష**
   2. వ్యవహార భాష
   3. మాండలిక భాష
   4. ప్రామాణిక భాష

124. సవరించిన కనీస అభ్యసన స్థాయిలలో 'రాతలలోని సంఘటనల క్రమాన్ని, ముఖ్యమైన భావాన్ని గుర్తించడం అనే సామర్థ్యాన్ని ఇలా సూచిస్తాము.

1. 3.5.5

**2. 3.3.5**

3. 3.4.6

4. 3.5.3

125. స్వరపేటికలోని నాదతంత్రులు శ్లథములయినప్పుడు పొందు ఉచ్చారణ.

**1. శ్వాసము**

2. నాదము

3. అనునాసికము

4. ఓష్ఠ్యము

126. ఇద్దరి సంభాషణలను వినేటప్పుడు ఆ వ్యక్తుల అభిప్రాయాన్ని గ్రహించగలగడమే

1. విమర్శనాత్మక శ్రవణం

2. చికిత్సాత్మక శ్రవణం

3. ప్రశంసా శ్రవణం

**4. సూక్ష్మభేదగ్రాహక శ్రవణం**

127. వ్యాసబోధనలో విద్యార్థులు తమ స్వీయ అభిప్రాయాలను ఇతరుల అభిప్రాయాలతో సమన్వయిస్తూ రాయడం

1. ప్రశంసా పద్ధతి
2. ప్రయత్న పద్ధతి
3. **ఆలోచనాత్మక పద్ధతి**
4. చర్చా పద్ధతి

128. వీరి కాలంలోని బ్రాహ్మీలిపి అమరావతి స్థూప శిధిలాలలో చూడవచ్చు.

1. శాతవాహనులు
2. **ఇక్ష్వాకులు**
3. శాలంకాయనులు
4. చాళుక్యులు

129. భావగ్రహణకు తోడ్పడే భాషా నైపుణ్యాలు

1. **శ్రవణం, పఠనం**
2. భాషణం, లేఖనం
3. శ్రవణం, లేఖనం
4. పఠనం, భాషణం

130. 'విద్యాలక్ష్యాలను సాధించడానికి తయారుచేసుకొనే ప్రణాళికను విద్యాప్రణాళిక అంటారు' అన్న విద్యావేత్త

1. కన్నింగ్‌హేం
2. ఆల్బర్ట్
**3. వించ్**
4. మౌలానా అజాద్

131. నియోజన పద్ధతిలో కనిష్ఠ ప్రణాళికలోని గౌణ విషయాల్లో చేరని అంశం

1. సంగీతం
2. చిత్రలేఖనం
**3. అన్యభాష**
4. తోటపని

132. చాటువుల గూర్చి బోధిస్తూ వాటి ప్రధాన గుణంగా దీనిని పేర్కొంటావు.

1. సమస్యాపూరణం
2. అధిక్షేపం
3. పొడుపు కథలు
**4. చమత్కారం**

133. నేటి విద్యార్థి భవిష్యత్తులో ఏ సబ్జక్టులను విజయవంతంగా అధ్యయనం చేయగలడో నిర్ణయించే మూల్యాంకనం

1. సంకలన మూల్యాంకనం
**2. ప్రాగుక్తిక మూల్యాంకనం**
3. నిర్మాణాత్మక మూల్యాంకనం
4. లోపనిర్ధారణ మూల్యాంకనం

134. ఒక విషయాన్ని బోధించి స్వల్ప వ్యవధిలో నిర్వహించడానికి అనుకూలమైంది

**1. నికష**
2. పరీక్ష
3. మాపనం
4. ప్రాగుక్తిక మూల్యాంకనం

135. 6, 7, 8 తరగతుల తెలుగు భాష సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాంశాలకు కేటాయించబడిన మార్కులు

1. 10
**2. 20**
3. 24
4. 36

136. 'ప్రాచీన కవులు, వారికాలం, బిరుదులు, సమకాలికులు, రచించిన కావ్యాలు, శైలి మొదలగు వివరాలతో ఒక పట్టిక తయారుచేయండి'. ఇది ఈ సామర్థ్యానికి చెందినది.

1. అవగాహన – ప్రతిస్పందన
2. వ్యక్తీకరణ – సృజనాత్మకత
3. భాషాంశం
4. **సంకల్ప నిర్వహణ**

137. పాఠ్య, సహపాఠ్య అంశాలను సమిష్టిగా పరిశీలించే మూల్యాంకనం

1. **నిరంతర సమగ్ర మూల్యంకనం**
2. లక్ష్యాధార మూల్యాంకనం
3. సామర్థ్యాధార మూల్యాంకనం
4. లోప నిర్ధారణ మూల్యాంకనం

138. కంప్యూటర్ సిమ్యులేట్ చేసిన సూక్ష్మ ప్రపంచ అన్వేషణ ద్వారా విద్యార్థుల మేధస్సుకు పెంచగలమని ఈ ఉపగమం విశ్వసిస్తుంది.

1. యాంత్రిక ఉపగమం
2. సమస్యా పరిష్కార ఉపగమం
3. **పరస్పరచర్యా ఉపగమం**
4. పరిహార ఉపగమం

139. ప్రబంధ వివరాలను విద్యార్థులకు తెలియజేస్తూ సుగాత్రీ, శాలీనుల కథ ఈ ప్రబంధంలోనిదిగా వివరిస్తావు.

1. వసుచరిత్ర
2. **కళాప్రపూర్ణోదయము**
3. మనుచరిత్ర
4. ఆముక్తమాల్యద

140. తరగతి గదిలో జాషువా రచనలను గూర్చి వివరిస్తూ ఆయన రచించిన దృశ్యకావ్యంగా దీనిని పేర్కొంటావు.

1. స్వయంవరం
2. **రుక్మిణీ కళ్యాణం**
3. కొత్తలోకం
4. హిమధామార్కధర పరిణయం

141. విద్యార్థికి వివిధ కావ్యములను గూర్చి పరిచయం చేస్తూ 'గుణనిధి కథ' ఈ కావ్యములోనిదిగా తెలియజేస్తావు.

1. హరవిలాసము
2. శివరాత్రి మహాత్మ్యం
3. భీమఖండం
4. **కాశీఖండం**

142. పాఠశాల తెలుగు వాచకాలలో 'ఇవి చేయండి' లో పదజాలం – వ్యాకరణాంశాలకు కేటాయించవలసిన పిరియడ్‌ల సంఖ్య

1. 1

**2. 2**

3. 4

4. 7

143. వ్యాకరణ బోధనలో 'పురుషవరుడు' – అను ఉదాహరణ పదంలోని విశేషణం

**1. వరుడు**

2. పురుషుడు

3. పురు

4. పురుష

144. సంకేత రూపంలో ఉన్న లిపిని అవగాహనతో శబ్దరూపంలోకి మార్చడమే

1. వినడం

2. మాట్లాడడం

**3. చదువడం**

4. రాయడం

145. వివిధ కవులు రచించిన నాటకాలను విద్యార్థులకు తెలియజేస్తూ 'శంబుకవథ' నాటక రచయితగా వీరిని పేర్కొంటావు.

1. దువ్వూరి రామిరెడ్డి

2. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

3. కొప్పరపు సుబ్బారావు

**4. త్రిపురనేని రామస్వామి**

146. వ్యక్తిని గాని, వ్యవస్థనుగాని, వ్యంగ్యంగా విమర్శించడమే ప్రధానలక్ష్యంగా గల ప్రక్రియ.

1. కథానిక

2. పీఠిక

**3. గల్పిక**

4. నాటిక

147. 'అభ్యసన కృత్యాలను ఉపాధ్యాయుడే స్వయంగా రూపొందించడం' – అను భావనకు సంబంధంగల పద్ధతి

1. నియోజన పద్ధతి

2. ఉద్యమ పద్ధతి

3. ప్రశ్నోత్తర పద్ధతి

**4. కృత్యాధార పద్ధతి**

148. 'భాష ఒక మానవీయ సమాచారాన్ని ప్రసాదించే ఒక అద్భుత సాధనం' అన్నవారు

**1. జె. వాట్ మౌ**

2. జాన్ పి. హ్యూగ్స్

3. ఛామ్‌స్కీ

4. ప్రొ. కృష్ణకుమార్

149. విషయసేకరణ, వర్గీకరణ, అమరిక, ప్రదర్శన, ముగింపు అనునవి ఇమిడియున్న ప్రక్రియ

1. వక్తృత్వం

2. ప్రదర్శనలు

**3. వ్యాసం**

4. లేఖ

150. ఇవి విషయ ప్రణాళికల రూపకల్పనను నిర్దేశిస్తాయి.

1. గమ్యాలు

**2. ఉద్దేశాలు**

3. లక్ష్యాలు

4. ఆదర్శాలు

151. కనీస అభ్యసన స్థాయిలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అనియత విద్య ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం అర్థంచేసుకోవడానికి వీలుగా ఉండవలసిన లక్షణం.

1. కార్యసాధకత

**2. వ్యక్తీకరణ యోగ్యత**

3. మూల్యాంకన యోగ్యత

4. జవాబుదారీ యోగ్యత

152. దీనికి 'ఏకరూపత' తప్పనిసరి

1. మాట్లాడే భాషకు

2. వినే భాషకు

**3. రాసే భాషకు**

4. వ్యక్తీకరించే భాషకు

153. గద్య బోధనలో ఇది అనుసరణీయంకాని పద్ధతి.

**1. పఠన పద్ధతి**

2. ప్రశంసా పద్ధతి

3. ఉదాహరణ పద్ధతి

4. చర్చా పద్ధతి

154. విద్యార్థులు నేర్చుకోవలసిన భాషమీద, సమస్యా పరిష్కార విధానాలపైనా దృష్టిపెట్టే ఫలితాలను సాధించడానికి ప్రయత్నించే ఉపగమం

1. సమగ్రానుభవ ఉపగమం
2. స్వీయ ప్రతిస్పందన ఉపగమం
3. స్వేచ్ఛా ఉపగమం
4. **ప్రక్రియా ఉపగమం**

155. కంప్యూటర్ సహాయ పాఠ్యాంశ బోధనలోని సోపానాల సంఖ్య

1. 2
2. **4**
3. 6
4. 8

156. విద్యాసాంకేతికతలో భాగమైన పంచ్‌డ్ కార్డ్సును విరివిగా ఉపయోగించిన శాస్త్రవేత్త

1. హోవర్డ్ ఐకెన్
2. జాన్ అటానవ్
3. జాన్ వాన్ న్యూమెన్
4. **హెర్మన్ హోలిరిత్**

157. 'కృత్రిమ మేధస్సు' అనే ఉపకరణం ద్వారా తయారుచేయబడిన కంప్యూటర్ ఈ తరానికి చెందినది

1. రెండవ తరం
2. నాల్గవ తరం
3. మూడవ తరం
**4. ఐదవ తరం**

158. కంప్యూటర్‌లో సమాచారాన్ని నిల్వచేయటానికి ఉపయోగపడు సాధనం

1. ఇన్‌పుట్ పరికరం (Input Unit)
2. అవుట్‌పుట్ పరికరం (Output Unit)
**3. కేంద్రీయ కార్యాసరణ విభాగం (C.P.U.)**
4. మానిటర్ (Monitor)

159. సాధారణంగా హార్డ్‌డిస్క్‌ను దీనితో కొలుస్తారు.

1. మెగాబైట్స్
**2. గిగాబైట్స్**
3. కిటోబైట్స్
4. నిబుల్స్

160. అష్టదిగ్గజాలను గూర్చి విద్యార్థులకు వివరిస్తూ 'కళావతీ వృత్తాంతం' ఈ ప్రబంధం లోనిదిగా తెలియజేస్తావు

1. వసుచరిత్ర

**2. మనుచరిత్ర**

3. పాండురంగ మహాత్మ్యం

4. ఆముక్తమాల్యద